మహేశ్వరం నియోజకవర్గం - బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే సబితారెడ్డి, తదితరులు

బతుకమ్మ ఘాట్ వద్ద..

కూకట్‌పల్లి బతుకమ్మ వేడుకల్లో కుటుంబ సభ్యులతో ఎమ్మెల్సీ నవీన్, తదితరులు

మహా నగరం.. ఓ పూదోట

మహా నగరంలో గురువారం పూల కోలాహలం కొనసాగింది. నగరంలో ఏ మూల, ఏ ప్రధాన కూడలి చూసినా పలు రకాల పూలు జాతర చేశాయి. నగరమంతా పూల సువాసనలతో గుబాళించింది. ఉదయం నుంచి సాయంత్రం పొద్దు పోయేదాకా.. పూల పండుగ ఆడంబరంగా సాగింది. ఈ నేపథ్యంలో నగరం.. ఓ పూదోటగా అవతరించింది. సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని నగరం యావత్తు రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చుకొని 'ఒక్కేసి చందమామ ఒక్క జాము ఆయె చందమామ' అంటూ పిల్లలు, యువతులు, మహిళ లంతా ఒక్కచోట చేరి వేడుకను జనరంజకంగా జరుపుకున్నారు. గత ఎనిమిది రోజులుగా కొనసాగుతున్న బతుకమ్మ వేడుక గురువారం సద్దుల బతుకమ్మతో వైభవంగా ముగిసింది

సికింద్రాబాద్‌లో తలసాని ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో...

మలక్‌పేట వాస్తు కాలనీలో సద్దుల బతుకమ్మ వేడుకల్లో..

నగరంలోని బతుకమ్మ ఘాట్ వద్ద..

మన్సూరాబాద్ డివిజన్ ద్వారకానగర్ కాలనీలో..

సికింద్రాబాద్ కర్బలా మైదాన్ ఆవరణలో...

కృష్ణానగర్ 'ఏ' బ్లాక్‌లో ఎవర్‌గ్రీన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

నెక్లెస్ రోడ్డులోని అంబేడ్కర్‌నగర్‌లో..

సిమెంట పరిశ్రమ ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదు

- పనులను అడ్డుకున్న అఖిలపక్ష నాయకులు

పనులు అడ్డుకొని జేసీబీ ముందు నిరసన తెలుపుతున్న అఖిలపక్ష నాయకులు

రామన్నపేట, అక్టోబర్ 10 : ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించకముందే సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు యంత్రాలతో పనిచేస్తే ఉపేక్షించేది లేదని రామన్నపేట పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ జెల్లెల పెంటయ్య అన్నారు. అదానీ అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయబోయే స్థలంలో జేసీబీలతో పని చేస్తుండగా గురువారం అఖిలపక్ష నాయకులు అడ్డుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని దెబ్బతీసే సిమెంట్ పరిశ్రమ ఈ ప్రాంతంలో నెలకొల్పవద్దన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ జరిగే వరకు ఎలాంటి పనులూ చేపట్టవద్దని హెచ్చరించారు. ఈ నెల 15న రామన్నపేటలో జరిగే సదస్సుకు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గురజాల అంజిరెడ్డి, కందుల హన్మంతు, మునుకుంట్ల లెనిన్, గోపగోని సహదేవ్, బుర్ర శ్రీశైలం, శానగొండ వెంకటేశ్వర్లు, రవీందర్, లింగస్వామి, రాము, సత్తయ్య, శ్రీను, మల్లేశ్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలి : ఎంపీడీఓ

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ రాములునాయక్

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 10 : మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీఓ రాములునాయక్ అన్నారు. ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో 2025–26 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ కూలీలకు పని కల్పించేందుకు కొత్త పనులను గుర్తించాలన్నారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి కూలీకి వంద రోజులు పని దినాలు కల్పించాలని ఆదేశించారు. సమావేశంలో ఏపీఓ రమేశ్, ఈసీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్త రతన్ టాటాకు నివాళి

రతన్ టాటా చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

భువనగిరి అర్బన్, అక్టోబర్ 10 : పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో గురువారం పారిశ్రామికవేత్త రతన్ టాటా చిత్రపటానికి సామాజిక ఉద్యమ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రతన్ టాటా పలు కంపెనీలు స్థాపించి లక్షలాది మంది కార్మికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని కొనియాడారు. బ్రిటీష్ కంపెనీలను కొనుగోలు చేసి దేశ ప్రతిష్టను ఉన్నత స్థాయిలో ఉంచారన్నారు. కార్యక్రమంలో నాయకులు బట్టు రామచంద్రయ్య, పాక జహంగీర్, శ్రీనివాస్‌రెడ్డి, బాలకృష్ణ, ఉస్మాన్ షరీఫ్ పాల్గొన్నారు.

సీపీఎం నాయకుడు లింగయ్యకు నివాళి

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 10 : మండలంలోని కూరెళ్లలో సీపీఎం సీనియర్ నాయకుడు అనంతుల లింగయ్య ఇటీవల మృతిచెందారు. గురువారం గ్రామంలో లింగయ్య సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకుడు రచ్చ గోవర్ధన్ మాట్లాడుతూ 30 సంవత్సరాల నుంచి కష్టజీవుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన కమ్యూనిస్టు యోదుడు లింగయ్య అన్నారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, గ్రామ కార్యదర్శి యాదయ్య, నాయకులు రాములు, సోమయ్య, నాగయ్య, చంద్రయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

పాత హైవే రోడ్డుకు మరమ్మతులు చేయాలి

ఆలేరు రూరల్, అక్టోబర్ 10 : ఆలేరు నుంచి శ్రీనివాసపురం వెళ్లే పాత హైవే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేశ్ అన్నారు. మండలంలోని గుండ్లగూడెం గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ రోడ్డుపై గుంతలు ఉండడంతో ప్రయాణికులు తరుచూ ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. గుంతలను తక్షణమే పూడ్చి మరమ్మతులు చేయాలని కోరారు. గుండ్లగూడెం రైల్వే గేట్‌కు ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలన్నారు.

పాడి రైతు కుటుంబాలకు చీరెలు పంపిణీ

రాజాపేట, అక్టోబర్ 10 : మండల కేంద్రంలోని పాల సొసైటీ పాడి రైతులకు గురువారం ఆ సంఘం చైర్మన్ సందిల భాస్కర్‌గౌడ్ సొంత డబ్బులతో చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ కాకల ఉపేందర్, నాయకులు చల్మలపల్లి లక్ష్మణ్, మేక మల్లేశం, సిద్దులు, యాదగిరి, మల్లేశం, కనకరాజు, రాజు, పాడి రైతులు పాల్గొన్నారు.

రేణికుంటలో డప్పుల పంపిణీ

రాజాపేట, అక్టోబర్ 10 : మండలంలోని రేణికుంటలో గురువారం దాత ఎసిరెడ్డి బాల్‌రెడ్డి అందించిన డప్పులను ఎసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా డప్పులను పంపిణీ చేసిన దాతను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బూర్గు శేఖర్ రెడ్డి, నాయకులు శ్రీధర్, సిద్దులు, రాంరెడ్డి, శ్రీరాములు పాల్గొన్నారు.

సమాజంలో మార్పునకు మహిళల కృషి అవసరం

- యూజీసీ చైర్మన్ ప్రొఫెసర్ జగదీశ్ కుమార్
- టీఎంవీలో ఘనంగా 19వ కాన్వకేషన్
- పది గోల్డ్ మెడల్స్, 780 మందికి డిగ్రీ అవార్డుల ప్రదానం

మహిళా విశ్వ విద్యాలయ కాన్వకేషన్‌లో యూజీసీ చైర్మన్ ప్రొ. జగదీశ్‌కుమార్, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. ఆర్.లింబాద్రి, టీఎంవీ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ విజ్జులత తదితరులు

సుల్తాన్ బజార్, అక్టోబర్ 10: మహిళలు సమాజంలో మార్పు తీసుకువచ్చేందుకు విశేషంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ ప్రొఫెసర్ జగదీశ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు కోఠిలోని తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయం 19వ కాన్వకేషన్ వేడుకలను దర్బార్ హాల్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి, ఉస్మానియా యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ రాములు, టీఎంవీ వీసీ ప్రొఫెసర్ విజ్జులత, స్పెషల్ ఆఫీసర్ ప్రొఫెసర్ సరస్వతమ్మలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. పది మంది విద్యార్థినులకు గోల్డ్ మెడల్స్‌ను,780 మంది విద్యార్థినులకు డిగ్రీ అవార్డులను ప్రదానం చేశారు. అనంత రం ఆయన మాట్లాడుతూ, విద్యార్థినులు గొప్ప కలలు కంటూ తాము ఎంచుకున్న మార్గంలో ఉన్నత శిఖ రాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి మాట్లాడుతూ, మహిళా విద్య సమాజానికి ఎంతో అవసరమని నాడే మహాత్మా జ్యోతిరావు పూలే గుర్తించారని, ఆయన గుర్తు చేశారు. మహిళల విద్య ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో టీఎంవీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ డాక్టర్ శైలజతో పాటు బోధన, బోధ నేతరులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు అధ్యాపకులకు యూజీసీ పే స్కేల్స్ అమలు చేయాలి

రాష్ట్ర వ్యాప్తంగా 12 విశ్వ విద్యాలయాలల్లో బోధిస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులకు యూజీసీ పే స్కేల్స్ అమలు చేయడంతో పాటు సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ ప్రొఫెసర్ జగదీశ్ కుమార్‌ను కాంట్రాక్టు అధ్యాపకులు కోరారు. ఈ మేరకు టీఎంవీలో కాన్వకేషన్ కార్యక్రమానికి విచ్చేసిన ఆయనను రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి సమక్షంలో కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం నాయకులు డాక్టర్ ఉపేందర్, డాక్టర్ సనత్, డాక్టర్ క్రిష్ణల బృందం గురువారం మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం నాయకులు డాక్టర్ శేఖర్‌రెడ్డి, డాక్టర్ యాద య్య, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ అనూరాధ, డాక్టర్ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి భావాలను పెంపొదించుకోవాలి : క్యామ మల్లేశ్

ఇంద్రపాలనగరంలో దుర్గామాత మండపం వద్ద పూజలో పాల్గొన్న క్యామ మల్లేశ్

రామన్నపేట, అక్టోబర్ 10 : ప్రజలు భక్తి భావాలను పెంపొదించుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్ అన్నారు. మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో దుర్గామాత మండపం వద్ద గురువారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులకు రూ.15వేల విరాళం అందజేశారు. అనంతరం గ్రామ యువకులతో సమావేశం నిర్వహించి వారికి దిశ నిర్దేశం చేశారు. మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. కడారి వెంకటేశ్, మేకల నరేశ్, రజినీకాంత్, జంగయ్య, గణేశ్, సత్యనారాయణ, దశరథ, మహేశ్, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ నుంచి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా..

- స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించిన రామ్మూర్తి

రాజాపేట, అక్టోబర్ 10 : మండలంలోని సింగారంలో పేద కుటుంబానికి చెందిన దండె రామ్మూర్తి ఆటో డ్రైవర్ నుంచి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఎదిగాడు. రామ్మూర్తి పేదరికంతో పై చదువులు చదువలేక ఆటో డ్రైవర్‌గా పని చేశాడు. పని చేసుకుంటేనే హైదరాబాద్‌లోని వీవీ ఈవినింగ్ కాలేజీలో ఇంటర్ పూర్తి చేశాడు. తార్నాక పీజీఆర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ చేశాడు. అనంతరం సెట్‌లో అర్హత సాధించి గురుకుల టీజీటీగా ఉద్యోగం సాధించాడు. ప్రస్తుతం ఆలేరు బీసీ గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నాడు. ఎంతో కష్టపడి చదివిన రామ్మూర్తి ఇటీవల నిర్వహించిన డీఎస్సీ రాసి స్కూల్ అసిస్టెంట్ తెలుగు పండిట్ ఉద్యోగం సాధించాడు. ఈ నెల 9న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.

దుర్గా పూజోత్సవాల్లో గవర్నర్

బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్ రోడ్ నంబర్ 1లో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాపూజ వేడుకలకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గురువారం హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం, అమ్మవారికి పుష్పాంజలి, దేవీ భోగ్ తదితర కార్యక్రమాల్లో గవర్నర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంజిత్ పాల్, తదితరులు పాల్గొన్నారు. – బంజారాహిల్స్, అక్టోబర్ 10

ఉస్మానియా దవాఖానలో ..

ఉస్మానియా జనరల్ హాస్పిటల్ యూరాలజీ విభాగంలో దుర్గామాత పూజలను ఆస్పత్రి సిబ్బంది గురువారం ఘనంగా నిర్వహించారు. పూజల్లో విభాగ అధిపతి డాక్టర్ మల్లికార్జున, ప్రొఫెసర్ డాక్టర్ ఎస్సార్కే ప్ర సాద్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆనంద్, అసిస్టెంట్ డాక్టర్లు, జూనియర్ డాక్టర్లు, ఓటీ ఇన్‌చార్జ్ విజయనిర్మల, నర్సింగ్ అధికారి కవిత, ఓటీ బోయ్స్ పాల్గొన్నారు.